# సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ, పార్వతీపురం

రేఖా నెంబర్ 86/2019/డి (టిడబ్ల్యూ) తేది 08.07.2021

## పత్రిక ప్రకటన

విజయనగరం జిల్లా నందు వివిధ ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న షెడ్యూల్డ్ తెగలకు నిర్దేశించబడిన గ్రూప్-4 మరియు లాస్ట్ గ్రేడ్ సర్వీసెస్‌లలో ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్ (లోకల్) ఉద్యోగములు అనగా ఒక టైపిస్ట్, ఒక వాచ్‌మెన్, మరియు ఒక వాచ్‌మెన్ కం స్వీపర్ పోస్టులు భర్తీ చేయుటకు తేది 1.7.2021 నాటికి 18 నుండి 47 సంవత్సరముల మధ్య వయస్సు కలిగియున్న గిరిజన మహిళ అభ్యర్థుల మరియు నోటిఫికేషన్‌లో పొందుపరచబడిన అర్హతలు కలిగి విజయనగరం జిల్లాకు చెందిన షెడ్యూల్డ్ తెగలకు చెందిన గిరిజన మహిళ అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తులు తే 12.7.2021ది నుండి తే 24.7.2021ది సాయంత్రం 5 గంటలలోపు దరఖాస్తు చేసుకోవలసిందిగా కోరడమైనది. దరఖాస్తులు తే 12.7.2021 నుండి 19.7.2021ది వరకు ఉపసంచాలకులు, గిరిజన సంక్షేమం, పార్వతీపురం, సహాయ గిరిజన సంక్షేమ అధికారి, పార్వతీపురం, సహాయ గిరిజన సంక్షేమ అధికారి, సాలూరు, సహాయ గిరిజన సంక్షేమ అధికారి, గుమ్మలక్ష్మీపురం మరియు సహాయ గిరిజన సంక్షేమ అధికారి, కురుపాం, ఉపసంచాలకులు, సాంఘిక సంక్షేమ కార్యాలయం, విజయనగరం వారి కార్యాలయ పని దినములలో (ఉదయం గం. 10.30 నుండి సా. 5.00 వరకు) లభ్యమగును. పూర్తి చేసిన దరఖాస్తులు ఉపసంచాలకులు, గిరిజన సంక్షేమం, పార్వతీపురం వారి కార్యాలయ పని దినములలో స్వయముగా అందజేయవలసినదిగా తెలియజేయడమైనది. పోస్ట్ ద్వారా వచ్చిన అప్లికేషన్స్ స్వీకరించబడవు.

| క్ర. నెం | ఉద్యోగం పేరు మరియు రోస్టర్ పాయింట్ | మొత్తం ఖాళీల వివరములు | విద్యార్హతలు |
|---|---|---|---|
| 1 | టైపిస్ట్ (లోకల్) రోస్టర్ పాయింట్ 8 ఎస్టీ మహిళ | 1 | గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుండి బ్యాచిలర్ డిగ్రీలో ఉత్తీర్ణత పొంది ఉండాలి. తెలుగు టైపు రైటింగ్ హయ్యర్ గ్రేడ్‌లో ఉత్తీర్ణత పొంది ఉండాలి. (గవర్నమెంట్ స్టాండర్డ్ కీ బోర్డు) తెలుగు టైపు రైటింగ్ హయ్యర్ గ్రేడ్‌లో అభ్యర్థులు లభ్యం కాని పక్షములో తెలుగు టైపు లోయర్ గ్రేడ్‌లో ఉత్తీర్ణత పొంది ఉండాలి. పై తెలిపిన విద్యార్హతలతో పాటుగా ఇంగ్లీష్ టైపు రైటింగ్ లోయర్ గ్రేడ్ కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడును. జిల్లా కలెక్టర్ విజయనగరం వారు నిర్వహించే ప్రొఫిసిఎన్సీ ఆఫ్ ఆఫీస్ ఆటోమేషన్ విత్ యూసేజ్ ఆఫ్ కంప్యూటర్ అండ్ అసోసియేటెడ్ సాఫ్ట్వేర్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించాలి. పూర్తి వివరాలు దరఖాస్తులో పొందుపరచబడినవి |
| 2 | వాచ్‌మెన్ (లోకల్) రోస్టర్ పాయింట్ 8 ఎస్టీ మహిళ | 1 | 5వ తరగతిలో ఉత్తీర్ణత పొంది ఉండాలి. మాజీ సైనిక ఉద్యోగులు లేదా సివిల్ డిఫెన్స్‌లో ట్రైనింగ్ లేదా హోమ్ గార్డ్ ట్రైనింగ్ పొంది ఉండాలి. పూర్తి వివరాలు దరఖాస్తులో పొందుపరచబడినవి. |
| 3 | వాచ్‌మెన్ కం స్వీపర్ (లోకల్) రోస్టర్ పాయింట్ 8 ఎస్టీ మహిళ | 1 | చదవడం, రాయడం తెలిసి ఉండాలి. అధిక విద్యార్హతలు, మార్కుల శాతం ఉన్న అభ్యర్థులు యొక్క మెరిట్ ప్రతిపాదికన ఎంపిక జరుగును. పూర్తి వివరాలు దరఖాస్తులో పొందుపరచబడినవి. |

సం/- పథక నిర్వహణాధికారి వారి తరపున, సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ, పార్వతీపురం

# బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

పార్వతీపురం టౌన్: జిల్లాలో వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో గ్రూప్ 4, లాస్ట్ గ్రేడ్ సర్వీసుల్లో ఖాళీగా ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ఐటీడీఏ పీఓ ఆర్.కూర్మనాథ్ గురువారం తెలిపారు. టైపిస్ట్, వాచ్‌మేన్, వాచ్‌మేన్ కమ్ స్వీపర్ పోస్టులు ఉన్నాయని తెలిపారు. దరఖాస్తుదారులు జూలై 1, 2021 నాటికి 18 - 47 సంవత్సరాల మధ్య వయసు కలిగి ఉండాలన్నారు. నోటిఫికేషన్‌లో తెలిపే విధంగా అర్హత కలిగి ఉండాలని పేర్కొన్నారు. జిల్లాకు చెందిన గిరిజన మహిళా అభ్యర్థులు మాత్రమే అర్హులని తెలిపారు. అర్హులైన వారు ఈ నెల 12 నుంచి 24వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులు ఉప సంచాలకులు, గిరిజన సంక్షేమ శాఖ, పార్వతీపురం, సహాయ గిరిజన సంక్షేమ అధికారి, పార్వతీపురం, సాలూరు, గుమ్మలక్ష్మీపురం, కురుపాం, ఉప సంచాలకులు, సాంఘిక సంక్షేమ కార్యాలయం విజయనగరంలో కార్యాలయ పనిదినాల్లో పొందవచ్చన్నారు. పూర్తిచేసిన దరఖాస్తులు డిప్యూటీ డైరెక్టర్ ట్రైబల్ వెల్ఫేర్, పార్వతీపురం కార్యాలయానికి ఈ నెల 24వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు స్వయంగా అందజేయాలని, పోస్టు ద్వారా వచ్చిన దరఖాస్తులు స్వీకరించబోమని తెలిపారు.